కోలోరెక్టల్ క్యాన్సర్‌పై 'కూరపాటి హాస్పిటల్' అవగాహన

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న వైద్యులు రమేశ్, రాధిక

హనుమకొండ చౌరస్తా, మార్చి 24 : కోలన్ క్యాన్సర్(పెద్ద పేగు క్యాన్సర్)కు సంబంధించి ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు కూరపాటి హాస్పిటల్ డాక్టర్ కూరపాటి రాధిక, రమేశ్ తెలిపారు. కోలోరెక్టల్ క్యాన్సర్‌కు సంబంధించిన అవగాహన పోస్టర్లను ఆవిష్కరించి, చైతన్య రథాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేశ్ మాట్లాడుతూ.. ప్రస్తుత జీవన విధానంలో పెద్దపేగు క్యాన్సర్ మహమ్మారి వ్యాప్తి చెందిందన్నారు. మలంలో రక్తం పడడాన్ని ప్రారంభ దశలోనే గుర్తించి డాక్టర్ సలహాలు పొందడం వల్ల క్యాన్సర్ నుంచి విముక్తి పొందవచ్చన్నారు. డాక్టర్ రాధిక మాట్లాడుతూ.. స్త్రీలలో ఇటువంటి ఇబ్బందులు ఉన్నా తగిన సమయంలో డాక్టర్ సలహాలు తీసుకోక పోవడం వల్ల వ్యాధి బారిన పడాల్సి వస్తుందని వివరించారు.

న్యాయవాదుల సంఘం ఎన్నికల కోలాహలం

వరంగల్ లీగల్, మార్చి 24 : వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికల కోలాహలం మొదలైంది. వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్‌లో 712 మంది ఓటర్లు, హనుమకొండ బార్ అసోసియేషన్‌లో 887 మంది న్యాయవాదులకు ఓటు హక్కు ఉన్నది. వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్ష స్థానం కోసం సీనియర్ న్యాయవాదులు తీగల జీవన్ గౌడ్, శ్రీరాఘవరావు, వేణుగోపాలరావు పోటీ పడుతున్నారు. ఉపాధ్యక్ష స్థానానికి మైదం జైపాల్, సుదర్శన్ పోటీలో ఉన్నారు. హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్ష స్థానానికి సీనియర్ న్యాయవాదులు మాతంగి రమేశ్‌బాబు, పులి సత్యనారాయణ పోటీ పడుతున్నారు. ఉపాధ్యక్ష స్థానానికి రఘుపతి, రాజన్ బాబు, రవీందర్, సిద్ధం యుగేంధర్ పోటీ పడుతున్నారు. చిదంబరనాథ్ వరంగల్ ఎన్నికల అధికారిగా, శ్రీనివాస్ రెడ్డి హనుమకొండ ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తున్నారు. ఈ నెల 28 ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. 6 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు.

రాష్ట్ర నాటక సమాజాల సమాఖ్య అధ్యక్షుడిగా సదానందం

పోచమ్మమైదాన్, మార్చి 24: తెలంగాణ రాష్ట్ర నాటక సమాజాల సమాఖ్య అధ్యక్షుడిగా ఓరుగల్లుకు చెందిన ఆకుల సదానందంను ఎంపిక చేశారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా ఈ కమిటీలో వరంగల్‌కు చెందిన ఆకుల సదానందంతోపాటు ఉపాధ్యక్షుడిగా డాక్టర్ కాజీపేట తిరుమలయ్య, కార్యవర్గ సభ్యులుగా గూడూరి బాలాజీ, సలహా మండలి సభ్యులుగా వనం లక్ష్మీకాంతారావు ఎన్నికయ్యారు. ఈ కమిటీ 2024 నుంచి 2028 వరకు నాలుగేళ్లపాటు కొనసాగనుంది. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ కళాకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి పరామర్శ

బాధితులను పరామర్శిస్తున్న చల్లా ధర్మారెడ్డి

ఖిలావరంగల్, మార్చి 24: గ్రేటర్ వరంగల్ 17వ డివిజన్ బొల్లికుంటలో బీఆర్ఎస్ నాయకుడు తుమ్మ సారగ్‌రెడ్డి తల్లి శకుంతల ఇటీవల మృతి చెందింది. ఆదివారం సాయంత్రం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బాధిత కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఆయన వెంట కార్పొరేటర్ గద్దె బాబు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

నర్సంపేట, మార్చి 24: పట్టణంలోని లీడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన అబాకస్, చెస్ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేసినట్లు నిర్వాహకులు రవికుమార్ తెలిపారు. కార్యక్రమంలో విస్డమ్ పాఠశాల డైరెక్టర్ జావెద్, ప్రకాశ్, ప్రవీణ్, సుధాకర్, డాక్టర్ విశ్వనాథ్‌నాయక్ పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ప్రధాన దారి

అప్పయ్యపల్లి-నేరేడుపల్లి రోడ్డుపై తేలిన కంకర

శాయంపేట, మార్చి 24 : మండలంలోని అప్పయ్యపల్లి నుంచి నేరేడుపల్లికి వెళ్లే దారి ప్రమాదకరంగా మారింది. కొన్ని నెలల క్రితం ప్రగతిసింగారం నుంచి కటాక్షపూర్ వరకు డబుల్ రోడ్డు నిర్మించారు. అయితే అప్పయ్యపల్లి పల్లెప్రకృతి వనం ముందు ఉన్న కల్వర్టు వద్ద కొత్త బీటీ రోడ్డు వేయకుండా వదిలేశారు. నెలల తరబడి బీటీ వేయకపోవడంతో కంకర తేలింది. భారీగా వెళ్తున్న కంకర టిప్పర్లు, ఇతర వాహనాలతో కల్వర్టు వద్ద గుంతలు ఏర్పడ్డాయి. కంకర తేలడంతో ద్విచక్రవాహనదారులు ఇబ్బందులు పడుతున్నట్లు చెబుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి బీటీ రోడ్డును పూర్తి చేయాలని కోరుతున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
jobs Apply Now!
SepTeK
★HNK లగ్జరీ ఎంటర్ ప్రైజెస్ వెయ్యి స్తంభాల గుడి ప్రక్కన Air Coolor & ఫర్నిచర్ షాపులో పని చేయడానికి సెల్స్ గర్ల్స్, సెల్స్ బాయ్స్, సూపర్ వైజర్, హెల్పర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర:9347881523.
NTW-321500
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-323227
HMDA & RERA PLOTS
★3-5 సంవత్సరాలలో Future City బీబీనగర్‌లో 200 ఎ।। AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA ప్లాట్లు 60% లోన్‌తో గేటెడ్ కమ్యూనిటీలో కలవు: 8109994456.
NT-320386
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

కమాండ్ కంట్రోల్ సెంటర్ పనుల్లో వేగం పెంచాలి

గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

ఐసీసీ సెంటర్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే, అధికారులు

వరంగల్, మార్చి 24 : ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్(ఐసీసీసీ) పనుల్లో వేగం పెంచాలని గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. ఆదివారం కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్న ఐసీసీ సెంటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిర్దేశిత గడువులోగా సెంటర్ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కంట్రోల్ కమాండ్ సెంటర్‌లో పొందుపరిచిన అంశాలను ఏజెన్సీ ప్రతినిధులు కమిషనర్‌కు వివరించారు. బల్దియా పరిధిలోని 7 జంక్షన్లు, ట్రాఫిక్‌కు సంబంధించిన దృశ్యాలు కనిపించేలా ఏర్పాటు పూర్తి చేశామని తెలిపారు. జంక్షన్‌లోని ఒకవైపు మాత్రమే రద్దీ ఉన్నప్పుడు ఐసీసీ సెంటర్‌లోని ప్రత్యేక యాప్ ద్వారా నియంత్రించవచ్చని చెప్పారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిర్వహణలో భాగంగా 66 డివిజన్ల వ్యాప్తంగా జీఐఎస్(జియోగ్రాఫికల్ ఐడెంటిఫికేషన్ సిస్టం) ద్వారా మ్యాపింగ్ చేశామని వివరించారు. కార్యక్రమంలో ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, ఈఈ సంజయ్‌కుమార్, ఐటీ మేనేజర్ రమేశ్, టెక్నీషియన్ పవన్ పాల్గొన్నారు.

వాహనాలపై నిఘా ఉంచాలి..

అనుమానాస్పద వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. ఆదివారం ఎంజీఎం సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టీ చెక్ పోస్ట్‌ను ఆమె సందర్శించారు. రిజిస్టర్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్ఎస్‌టీ ముఖ్య అధికారి శ్రీనివాస్ రెడ్డి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గోపి పాల్గొన్నారు.

డబ్బులు ఇవ్వలేదని ఇంటికి నిప్పుపెట్టిన కొడుకు

నెక్కొండ, మార్చి 24: తాను చేసిన అప్పులు తీర్చేందుకు తల్లిదండ్రులు డబ్బులు ఇవ్వడం లేదని ఆగ్రహంతో కొడుకు ఇంటికి నిప్పంటించిన ఘటన నాగారంలో జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. నాగారానికి చెందిన కుమ్మరి వెంకన్న-ఐలమ్మ దంపతులు పదేళ్ల క్రితం జీవనోపాధి కోసం హైదరాబాద్‌కు వలస వెళ్లారు. వారి కుమారుడు మధుకు స్వప్నతో వివాహమైంది. అందరూ హైదరాబాద్‌లోనే ఉంటున్నారు. అక్కడే పెట్రోల్ బంక్‌లో పని చేస్తున్న మధుకు వ్యక్తిగత కారణాలతో రూ. లక్షన్నర వరకు అప్పులయ్యాయి. వాటిని తీర్చేందుకు డబ్బులు ఇవ్వాలంటూ మధు తన తల్లిదండ్రులను వేధిస్తున్నాడు. తమ బంధువుల ఇంట్లో జరుగనున్న వేడుక కోసం రెండు రోజుల క్రితం మహబూబాబాద్ జిల్లాలోని కంబాలపల్లికి అందరూ వెళ్లారు. అక్కడ కూడా డబ్బుల విషయంలో తల్లిదండ్రులతో మధు గొడవపడ్డాడు. కోపంతో మధు శనివారం రాత్రి తమ సొంత గ్రామమైన నాగారానికి చేరుకున్నాడు. ఆదివారం ఉదయం తమ ఇంటి సమీపంలోని బైక్ నుంచి పెట్రోల్ తీసి ఇంటిపై పోసి నిప్పంటించాడు. ఈ ఘటనతో ఇంట్లోని వస్తువులు, సామగ్రి కాలిపోయి రూ. 50 వేల ఆస్తినష్టం జరిగింది. ఈ ఘటనపై ఎస్సై మహేందర్‌ను వివరణ కోరగా తమనకు ఎలాంటి ఫిర్యాదు అందలేదన్నారు.

తెగిన విద్యుత్ తీగె.. తప్పిన ప్రమాదం

శాయంపేట, మార్చి 24 : మండల కేంద్రంలోని ఓ వీధిలో విద్యుత్ తీగె తెగి మంటలు లేచిన ఘటన ఆదివారం జరిగింది. కుమ్మరి వాడలో రోడ్డు పక్కన వినాయక మండపం ఉన్నది. ఓ విద్యుత్ తీగె మధ్యాహ్నం తెగిపడి మండపం ఇనుప స్తంభానికి తాగి మంటలు లేచాయి. స్థానికులు గమనించి వీడియో తీసి శాయంపేట వాట్సాప్ గ్రూప్‌లో షేర్ చేసినట్లు తెలిపారు. దీన్ని చూసిన విద్యుత్ సిబ్బంది వెంటనే విద్యుత్‌ను నిలిపివేసి అక్కడికి చేరుకుని తీగెను తొలగించారు.

ట్రాక్టర్ కింద పడి బాలుడికి తీవ్ర గాయాలు

నర్సంపేట రూరల్, మార్చి 24: ట్రాక్టర్ ప్రమాదంలో బాలుడికి తీవ్ర గాయాలైన ఘటన గుంటూరుపల్లి గ్రామ శివారు భీమ్లాతండాలో ఆదివారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. లక్ష్మీపల్లికి చెందిన కత్తి రాజు కుమారుడు హర్షవర్ధన్(బిట్టు) 2వ తరగతి చదువుతున్నాడు. ఆదివారం పాఠశాలకు సెలవు రోజు కావడంతో బాలుడు మరో నలుగురు స్నేహితులతో కలిసి ట్రాక్టర్‌లో సరదాగా భీమ్లాతండాకు వెళ్లారు. అక్కడ కంకర తీసుకొని తిరిగి లక్ష్మీపల్లికి బయల్దేరారు. మార్గమధ్యంలో హర్షవర్ధన్ ట్రాక్టర్ పైనుంచి కిందకు దూకగా ట్రాక్టర్ టైరు అతడి తొడ పైనుంచి వెళ్లింది. దీంతో తీవ్ర గాయంతోపాటు రక్తస్రావమైంది. స్థానికులు గమనించి బాలుడిని వరంగల్‌లోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించి చికిత్స అందిస్తున్నారు.

జేసీబీ వాహనం సీజ్

శాయంపేట, మార్చి 24 : చెరువులో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తోడుతున్న జేసీబీనీ సీజ్ చేసినట్లు ఎస్సై ప్రమోద్‌కుమార్ ఆదివారం తెలిపారు. మండలంలోని వసంతాపూర్ గ్రామ శివారులోని పెద్దమ్మకుంట చెరువులో జేసీబీతో మట్టి తీస్తున్నట్లు సమాచారం వచ్చినట్లు తెలిపారు. పోలీసు సిబ్బంది వెళ్లి తనిఖీ చేయగా, ఎలాంటి అనుమతులు లేకపోవడంతో వాహనాన్ని సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించి తహసీల్దార్‌కు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

పేద వధూవరులకు ఆర్థిక సాయం

నర్సంపేట, మార్చి 24: నిరుపేద వధూవరులకు పుస్తె, మట్టెల కోసం మెపా నాయకులు ఆదివారం రూ. 41,116 ఆర్థిక సాయం అందజేశారు. దుగ్గొండి మండలం తిమ్మంపేటకు చెందిన మేక ఇందు-భూమా నాగరాజు వివాహం త్వరలో జరుగనుంది. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా మెపా జిల్లా నాయకులు రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి పెళ్లి పుస్తె, మట్టెల కోసం రూ. 41,116 నగదు అందజేశారు.

కార్మికుడి కుటుంబానికి..

గీసుగొండ, మార్చి 24 : గ్రేటర్ 15 డివిజన్ గోపాల్‌రెడ్డి నగర్‌కు చెందిన భవన నిర్మాణ కార్మికుడు ఉడత శివ ఇటీవల ఆత్మహత్య చేసుకోగా, విషయం తెలుసుకున్న సీఐ పవన్‌కుమార్ అతడి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం, నిత్యావసర సరుకులను అందించారు. ఎస్సైలు వెంకన్న, జానీషాపా ఉన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

చెన్నారావుపేట, మార్చి 24: అమీనాబాద్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో సోమవారం విద్యుత్‌కు అంతరాయం ఏర్పడనున్నట్లు డీఈఈ శ్రీధర్ తెలిపారు. ఉదయం 8 నుంచి 10 గంటల వరకు సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేటి నుంచి కొమ్మాల జాతర

ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

గీసుగొండ, మార్చి 24 : కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి జాతర సోమవారం ప్రారంభం కానుంది. దేవాదాయ, పోలీసు, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, ఇతర శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా హోలీ రోజు స్వామి వారికి అర్చకులు పూర్ణాహుతి, ధ్వజపట ఉద్వాసన, శకటయానోత్సవం అనంతరం భక్తి బండ్లు తిరగడంతో జాతర ప్రారంభమవుతుంది. జాతరకు ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచే కాకుండా కరీంనగర్, హైదరాబాద్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తారురు. వరంగల్-నర్సంపేట ప్రధాన రహదారి నుంచి ఆలయం వరకు ఉన్న రోడ్డును వన్‌వే చేశారు. వాహనాలు స్వామి వారి గుట్ట చుట్టూ ప్రదక్షిణం అనంతరం తిరిగి సూర్య తండా మీదుగా బయటకు వెళ్లేలా పోలీసులు ఏర్పాట్లు చేశారు. ఎన్నికల కోడ్ దృష్ట్యా ఈ సారి జాతరలో రాజకీయ ప్రభలు, ఫ్లెక్సీలకు అనుమతి లేదని ఈస్టుజోన్ డీసీపీ రవీందర్ ఇప్పటికే ప్రకటించారు. భక్తి ప్రభలు కట్టేందుకు అనుమతిచ్చారు. జాతరలో భక్తుల సౌకర్యార్థం హెల్త్‌క్యాంపుతో పాటు అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచుతారు. జాతరలో 30కి పైగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. జాతర బందోబస్తులో మామునూరు ఏసీపీ తిరుపతి, 8 మంది సీఐలు, 16 మంది ఎస్సైలతో పాటు మొత్తం 200 మంది విధుల్లో ఉంటారని డీసీపీ రవీందర్ తెలిపారు. జాతర విజయవంతానికి అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఏసీపీ తిరుపతి, సీఐ పవన్‌కుమార్, ఎస్సైలు వెంకన్న, జానీపాషా పాల్గొన్నారు.

మంచిని పెంచడానికి కవిత్వం దోహదపడుతుంది

కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత అంపశయ్య నవీన్

ప్రశంసా పత్రాలతో నిర్వాహకులు

హనుమకొండ, మార్చి 24 : మంచిని పెంచడానికి కవిత్వం ఎంతగానో దోహదపడుతుందని కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ అంపశయ్య నవీన్ అన్నారు. వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో 'ఎల్లలు లేని కవిత్వం మానవాళికి మార్గదర్శనం' అనే అంశంపై ఆదివారం కలెక్టరేట్‌లోని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ భవనంలో సర్వభాషా కవి సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజ మార్పు కోసం కవుల రచనలు ఉపయుక్తంగా ఉంటాయని కొనియాడారు. కవి సమ్మేళనంలో సుమారు 40 మంది కవులు వివిధ భాషల్లో వారి రచనలను వినిపించారు. కార్యక్రమంలో చైతన్య విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ గుర్రపు దామోదర్, సంస్థ బాధ్యులు మహ్మద్ సిరాజుద్దీన్, ప్రొఫెసర్ బానోత్ సురేశ్‌లాల్, శ్రీపాద సుధాకర్‌రావు, ప్రొఫెసర్ గూడ నరసింహమూర్తి, ఘంటా రామిరెడ్డి, ప్రొఫెసర్ కొక్కొండ విజయబాబు, సంస్థ పీఆర్‌వో నిమ్మల శ్రీనివాస్, ఏసీపీ విజయకుమార్, సామాజిక వేత్తలు అనితారెడ్డి, కాజీపేట పురుషోత్తం, డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, సూత్రపు అభిషేక్, గట్టు మహేశ్‌బాబు, విప్పనపల్లి రవికుమార్ పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్‌పై సందిగ్ధం!

- **విధి విధానాలు ఖరారు చేయని ప్రభుత్వం**
- **గ్రేటర్ పరిధిలో పెండింగ్‌లో 96 వేల దరఖాస్తులు**

వరంగల్, మార్చి 24 : ప్రభుత్వం ప్రకటించిన ఎల్ఆర్ఎస్‌పై సందిగ్ధం నెలకొంది. పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్లియర్ చేసేందుకు ప్రభుత్వం మార్చి 31 చివరి తేదీగా ప్రకటించింది. అయితే క్రమబద్ధీకరణకు ప్రభుత్వం ఎలాంటి విధి విధానాలను ఖరారు చేయలేదు. ప్రకటించిన గడువు దగ్గర పడుతుండడంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు అయోమయానికి గురవుతున్నారు. కార్పొరేషన్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. 2020 ఆగస్టు 30 వరకు ఖాళీ స్థలాల క్రమబద్ధీకరణకు దరఖాస్తులను స్వీకరించారు. గ్రేటర్‌లో రెండు లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై అప్పటి కమిషనర్ వీపీ గౌతం ప్రత్యేక దృష్టిసారించి చాలా వరకు క్లియర్ చేశారు. అయినా ఇంకా బల్దియా వద్ద 96 వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను మార్చి 31వ తేదీ వరకు క్లియర్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి మాటలు ప్రకటనలకు మాత్రమే పరిమితమయ్యాయి. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఖాళీ స్థలాల క్రమబద్ధీకరణ ఉచితంగా చేయాలని దరఖాస్తుదారులు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుత నిబంధన ప్రకారం ఖాళీ స్థలం రిజిస్ట్రేషన్ విలువపై ఎల్ఆర్ఎస్ ఫీజు 14 శాతం వసూలు చేస్తారు. దీంతో పాటు 14 శాతం ఎల్ఆర్ఎస్ చార్జీపై 44 శాతం ఫినలైజేషన్ చార్జీలు వసూలు చేస్తారు. దీని ప్రకారం ఒక్కో దరఖాస్తుదారు లక్షల రూపాయలు ఎల్ఆర్ఎస్ చార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. దీంతో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు ఇప్పుడు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతున్నారు.

ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం

స్థలాలను కాపాడడంలో అధికారుల నిర్లక్ష్యం

రియల్టర్లు ఆక్రమించుకున్న ప్రభుత్వ స్థలం

నర్సంపేట, మార్చి 24: ప్రభుత్వ అవసరాల కోసం భూమి లేదంటారు. కానీ, రియల్టర్లు మాత్రం సర్కారు స్థలాలను దర్జాగా కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ రూ. కోట్లు గడిస్తున్నారు. నర్సంపేటలో ప్రభుత్వ స్థలాలను రియల్ వ్యాపారులు కబ్జా చేస్తుంటే.. కాపాడాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంపై పట్టణ ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు స్థల సేకరణలో భాగంగా భూమి లేదని చెప్పే అధికారులకు ఈ భూములు ఎందుకు కనిపించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అసైన్డ్ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారంలో వాడుతుంటే అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల మౌనం నర్సంపేటలో రియల్టర్లకు వరంగా మారిందంటున్నారు. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తున్నారని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రియల్టర్ల నుంచి ప్రభుత్వ భూములను కాపాడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

తాగునీరు.. డ్రైనేజీ పాలు

- **నీటి సరఫరాలో 30 శాతం వృథా**
- **గ్రేటర్ అంతా లీకేజీలు**
- **పట్టించుకోని అధికారులు**

యాదవనగర్‌లో పైపులైన్ లీకేజీకి మరమ్మతు చేస్తున్న సిబ్బంది

కలిమాబాద్‌లో డ్రైనేజీలోకి వదిలిన మిషన్ భగీరథ నల్లా పైపు

వరంగల్, మార్చి 24 : గ్రేటర్ ప్రజల గొంతులు తడపాల్సిన తాగునీరు డ్రైనేజీ పాలవుతున్నది. పట్టించుకోవాల్సిన బల్దియా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఒక వైపు మిషన్ భగీరథ నల్లా ద్వారా వచ్చే తాగునీరు డ్రైనేజీల పాలవుతుండగా, మరో వైపు లీకేజీలతో ప్రతి రోజు నగరంలో 30 శాతం వృథాగా పోతున్నట్లు అధికారులే ఒప్పుకోవడం గమనార్హం. తాగునీటి సరఫరా సమయంలో ఇంజినీర్లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించడాన్ని ఏనాడో మరిచిపోయారు. అధికారుల పనితీరును గాడిలో పెట్టాల్సిన పాలకవర్గం సమీక్షలు చేస్తూ సరిపెడుతున్నది. గ్రేటర్ పరిధిలో రోజు 210 ఎంఎల్‌డీల తాగునీరు సరఫరా చేస్తుంటారు. దీనిలో సుమారు 60 ఎంఎల్‌డీల నీరు వృ థా అవుతున్నది. గ్రేటర్‌లో సుమారు 2లక్షల 12 వేల నల్లా కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో పబ్లిక్ హెల్త్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన మిషన్ భగీరథ పథకంలో సుమారు లక్ష కనెక్షన్లు ఇచ్చారు. ఈ కనెక్షన్లకు అధికారులు ఎక్కడా ఆన్ ఆఫ్‌లు పెట్టక పోవడంతో పెద్ద ఎత్తున తాగునీరు డ్రైనేజీలోకి వెళ్తున్నది.

అడుగడుగునా లీకేజీలు..

గ్రేటర్‌లో అడుగడుగునా లీకేజీలు కనిపిస్తున్నాయి. ఏ గల్లీకి వెళ్లినా పైప్‌లైన్ లీకేజీలే దర్శనమిస్తున్నాయి. మరమ్మతుల పేరుతో అధికారులు లక్షలు ఖర్చు చేస్తున్నారు. గ్రేటర్‌లో 2,217 లీకేజీలను గుర్తించి ఇప్పటి వరకు 1,649 లీకేజీలను అరికట్టినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ఇంకా 568 లీకేజీలను అధికారులు మరమ్మతులు చేయాల్సి ఉన్నది. మరమ్మతులు చేసిన లీకేజీలే మళ్లీ మళ్లీ లీకేజీ అవుతున్నాయని అంటున్నారు. మరమ్మతుల పేరుతో రోజుల తరబడి తాగునీటి సరఫరా నిలిపివేయడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. బల్దియా పాలకవర్గం తాగునీటి వృథాపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉన్నది.

మల్లన్న ఆలయంలో భక్తుల సందడి

రథసేవలో పాల్గొన్న భక్తులు

ఐనవోలు, మార్చి 24: ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయం భక్తులతో సందడిగా మారింది. ఆదివారం వారం తప్పు జాతరకు భక్తులు వివిధ జిల్లాల నుంచి వేలాదిగా తరలివచ్చారు. స్వామి, అమ్మవార్లకు భక్తులు ఒడిబియ్యం, వస్త్రాలు సమర్పించారు. మరికొందరు స్వామి వారికి రథసేవ నిర్వహించారు. వారాంతపు జాతరలో స్వామి వారికి అభిషేకం, కల్యాణం జరిపించారు.

వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణం

గిర్మాజీపేట, మార్చి 24 : స్టేషన్‌రోడ్‌లోని ఆకారపు వారి గుడిలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని ఆదివారం రాత్రి ప్రధానార్చకుడు లంకా శివకుమార్‌శర్మ కనులపండువగా నిర్వహించారు. ఈవో వెంకట్రావు ఏర్పాట్లు చేయించారు. అనంతరం భక్తులు లలితా పారాయణం చేశారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్, ట్రస్టీ ఆకారపు హరిశేకుమార్-స్వాతి దంపతులు, అర్చకులు రాపాక జగన్మోహన్‌శర్మ, ఆలయ సిబ్బంది వీరన్న, లక్ష్మి, భక్తులు పాల్గొన్నారు.

నేటి నుంచి వెంకన్న బ్రహ్మోత్సవాలు

హసన్‌పర్తి, మార్చి 24 : భీమారంలోని స్వయంభూ ఎర్రగట్టుగుట్ట వేంకటేశ్వరస్వామి జాతర బ్రహ్మోత్సవాలు సోమవారం ప్రారంభం కానున్నాయి. హోలీ పర్వదినం నుంచి ఐదు రోజులపాటు ఉత్సవాలు జరుగనున్నాయి. ఈ